# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.**12.05.2025.**

## <u>చీటింగ్ కేసులో నిందితునికి మూడు సంవత్సరాల జైలుశిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.</u>

ఎన్.టి.ఆర్ జిల్లా, పోలీసు కమిషనరేట్ పరిధిలోని భవానిపురం పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: **334/2019** u/s 406,420 IPC కేసులో నిందితుడైన విజయవాడ విధ్యాధరపురం ఎరియాకు చెందిన చింతపల్లి శ్రీరామ్ (39 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**12-05-2025** వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి బి. రాధా రాణి గారు నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఫిర్యాది భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యాదరపురం ఏరియాలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది ఇంటి సమీపంలోని శ్రీరామ్ అనే వ్యక్తి ఫిర్యధి ఇంట్లో నమ్మకంగా పనిచేస్తూ అవసరమైన సమయంలో వాళ్ళ వెండి బంగారపు వస్తువులను తాకట్టు పెట్టి డబ్బులు తీసుకురావడం మల్లి డబ్బులు కట్టినప్పుడు వస్తువులను తీసుకురావడం చేసేవాడని,ఈ క్రమంలో 2018 ఆగస్టు నెలలో ఫిర్యాది వాళ్లకు డబ్బులు అవసరం అయ్యి ఎప్పటిలాగానే బంగారం, వెండి వస్తువులను శ్రీరామ్ కు ఇచ్చి తాకట్టు పెట్టి డబ్బులు తీసుకు రమ్మని చెప్పగా ఆ బంగారపు, వెండి వస్తువులను తీయనుకుని వెళ్లినట్లు అడిగితే రేపు మాపు అంటూ తప్పించుకుని తిరుగుతున్నట్లు, నమ్మకంగా 10 లక్షల రూపాయల విలువైన వస్తులను తీసుకుని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన శ్రీరామ్ పై విచారించి తగు న్యాయం చేయవలసిందిగా భవానీపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యాప్తును ప్రారంభిండమైనది.

దర్యాప్తులో భాగంగా ఎస్. ఐ. గారికి రాబడిన సమాచారం మేరకు ది.**<u>03-07-2019</u>** వ తేదిన చింతపల్లి శ్రీరామ్ ను అరెస్టు చేసి, కోర్టు లో ప్రవేశపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన విజయవాడ విధ్యాధరపురం ఎరియాకు చెందిన చింతపల్లి శ్రీరామ్ (39 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**12-05-2025** వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి బి. రాధా రాణి గారు నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వై. శివ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు గారు, ప్రస్తుత భవానీపురం ఇన్స్పెక్టర్ శ్రీ ఉమా మహేశ్వర రావు గారు, మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 07 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★